క్లుప్తంగా

అంకాపూర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ కవాతు



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రాథమిక శిక్షావర్గ కార్యక్రమం కొనసాగుతోంది. ఏడురోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమంలో ఆదివారం స్వయం సేవకులతో పద సంచలనం కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్వయం సేవకులు దేశభక్తి నినాదాలతో గ్రామంలో కవాతు నిర్వహించారు. నగర సంఘ చాలక్ పోల్కం నారాయణ, నగర కార్యవాహ రాజ్ కుమార్, సహ కార్యవాహ బాలనంద్, వ్యవస్థా ప్రముఖ్ దయా సాగర్, స్వయం సేవకులు పాల్గొన్నారు.

నిత్యం ధ్యానం చేయాలి



పెర్కిట్(ఆర్మూర్): ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా నిత్యం ధ్యానం చేయాలని పిరమిడ్ మాస్టర్ మిట్ట మనోహర్ అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం పీఎస్ఎస్ఎం నవనాథపురం కమిటీ, వీడీసీ ఆధ్వర్యంలో ధ్యానాత్మ జ్ఞాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మనోహర్ మాట్లాడుతూ.. జీవ హింస చేస్తూ మాంసాహారం భుజించడం మహాపాపమన్నారు. అనంతరం గ్రామంలో 500 మంది ధ్యానులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. సాయి కృష్ణారెడ్డి, తిరుమల గంగారాం, నల్ల గంగారెడ్డి, బొడ్డు దయానంద్, మామిడి లక్ష్మారెడ్డి, మల్యాద్రి, ఇస్సాపల్లి చిన్నయ్య, పులి రాజుగౌడ్, నాగంపేట శ్రీనివాస్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ నియోజకవర్గంలో బీజేపీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడ్లూరి శ్రీనివాస్ అన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని బీటీనగర్‌లోని 72,79 పోలింగ్ బూత్‌లతో సభ్యత్వం నమోదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష్యానికి మించి పార్టీ సభ్యత్వాలు చేయాలన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, నాయకులు పసులోటి గోపి కిషన్, శేఖర్, మారుతి, బొడ్డు నరేష్, రాజేష్, రవిందర్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం



బోధన్: పట్టణంలోని లయన్స్ కంటి ఆస్పత్రి ఆడిటోరియంలో ఆదివారం బోధన్ ప్రైవేట్ స్కూల్స్ అండ్ కాలేజ్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టౌన్ సీఐ వెంకట నారాయణ, లయన్స్ కంటి ఆస్పత్రి వ్యవస్థాపకుడు బసవేశ్వర్‌రావు, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ లక్ష్మి హాజిరై, మాట్లాడారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌరవం ఉందన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. కొడాలి కిషోర్, దిగంబర్‌రావు, హరికృష్ణ, మిద్దెల రాజు, కృష్ణ మోహన్, శ్రీనివాస్‌రావు, సూర్యప్రకాష్, జయ ప్రకాష్, సురేష్, మనోజ్, బలరాంరెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

వడ్డె ఓబన్నకు ఘన నివాళి



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జిరాయత్ నగర్‌లో ఆదివారం వడ్డెర సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డె ఓబన్న వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వడ్డె ఓబన్న విగ్రహానికి మున్సిపల్ కౌన్సిలర్ సంగీతా ఖాందేష్, వడ్డెర సంఘం సభ్యులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఖాందేష్ సత్యం, వడ్డెర సంఘం సభ్యులు గండికోట రాజన్న, మాయని ఎల్లయ్య, ఎత్తరీ రాజారాం, దండుగుల వెంకటి, మక్కల సాయినాథ్ పాల్గొన్నారు.

అసంపూర్తిగా గిడ్డంగి నిర్మాణం

- చౌట్‌పల్లిలో ఏడాది క్రితం పనులు ప్రారంభించినా ఇప్పటికీ పూర్తికాని వైనం
- పట్టించుకోని అధికారులు



చౌట్‌పల్లిలో నిలిచిపోయిన గిడ్డంగి పనులు

కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గిడ్డంగి(గోదాం) నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. పనులు ప్రారంభించి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ పూర్తికాకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది. గిడ్డంగి నిర్మాణం బేస్‌మెంట్ లెవెల్‌కే పరిమితం కాగా, నాలుగు నెలలుగా పనులు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

రూ. 15లక్షల నిధులు కేటాయింపు..

చౌట్‌పల్లిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గిడ్డంగి శిథిలావస్థకు చేరడంతో ఏడాది క్రితం పూర్తిగా తొలగించారు. దాని స్థానంలో నూతన గిడ్డంగి నిర్మాణానికి ప్రతిపాదించారు. నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్(రాజ్యసభ) నుంచి రూ.15లక్షలు మంజూరు కాగా, గతేడాది ఆగస్టు 28న అప్పటి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టర్ పనులు చేపట్టి పిల్లర్లు, గోడలు నిర్మించి పనులను నిలిపి వేశారు. ఇంకా రూఫ్, ఫ్లోరింగ్, గోడలు, ప్లాస్టరింగ్, పెయింటింగ్ తదితర పనులు చేపట్టాల్సి ఉంది. పనుల నిలిపివేతపై పాలకవర్గం సభ్యులు కాంట్రాక్టర్‌ను నిలదీసినా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో మిన్నకుండా ఉండిపోయారు. ఎరువులను నిల్వ ఉంచడానికి గిడ్డంగి లేకపోవడంతో చాలీచాలని ప్రైవేట్ స్థలంలో నిల్వ ఉంచుతున్నారు. ఎరువులను నిల్వ చేయడానికి గిడ్డంగి లేక అవసరమైన మేరకు ఎరువులు తెప్పించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. పనుల విషయమై పీఆర్‌ఏఈ శ్రీనివాస్‌ను సంప్రదించగా, కాంట్రాక్టర్‌కు ఆరోగ్యం బాగాలేదని ఒకసారి, గత పనుల బిల్లులు రాకపోవడంతో చేయడం లేదని మరోసారి పొంతనలేని సమాధానాలు చెప్పారు. పనులు పూర్తిచేయనిదే బిల్లులు చెల్లిస్తారా అని అడిగితే వేరే పనులకు సంబంధించి కాంట్రాక్టర్‌కు బిల్లులు రావలసి ఉన్నందునే పనులు చేపట్టడం లేదని పేర్కొన్నారు. కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేశారా అని అడిగితే మౌఖికంగా చెప్పామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గిడ్డంగి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

గిడ్డంగి త్వరగా నిర్మించాలి..



గిడ్డంగి నిర్మాణంపై అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదు. గిడ్డంగి లేకపోవడంతో ఎరువుల బస్తాలు నిల్వ చేయడానికి స్థలం కరువైంది. దీంతో రైతులకు అవసరమైనంత ఎరువులు తెప్పిస్తలేరు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించాలి.

– బానవత్ జవహర్ నెహ్రూ, రైతు, చౌట్‌పల్లి

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



రుద్రూర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



కల్లూర్ గ్రామంలో..



కోటగిరి మండల కేంద్రంలో...

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు లలిత త్రిపురదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈసందర్భంగా ఆయా మండపాల్లో మండపాల నిర్వాహకులు, భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. అలాగే పలు మండపాల వద్ద అన్నదానాలు ఏర్పాటు చేశారు. నవీపేట మండల కేంద్రంలోని ధర్యాపూర్ మహాలక్ష్మి ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గామాతను ఆదివారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దుర్గామాత మాలధారణ స్వాములను సన్మానించారు. మహాలక్ష్మి మందిర ఆవరణలో నూతనంగా నిర్మించనున్న ఆలయానికి మొదటి విడతగా రూ.1,16,000ను విరాళంగా అందిస్తానని ప్రకటించారు.



ఆలూర్‌లో..





బాల్కొండలో హోమం నిర్వహిస్తున్న భక్తులు.. నవీపేట్‌లో మాలధారులతో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావ్

సీపీఎం సంస్థాగత పటిష్టత కోసమే మహాసభలు



బోధన్‌లో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

బోధన్: సీపీఎం సంస్థాగత పటిష్టత కోసం గ్రామ స్థాయి నుంచి పార్టీ శాఖల ఏర్పాటుకు మహాసభలు కొనసాగుతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. పట్టణంలోని రాకాసీపేట్‌లో ఆదివారం ఆయన డివిజన్ ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. ఈ నెల 19న బోధన్ ఏరియా మహాసభ నిర్వహించనున్నామని, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం కోసం ప్రభుత్వ చర్యలేవీ కనిపించడం లేదన్నారు. లేఆఫ్ కాలం నాటి నుంచి కార్మికులకు రావాల్సిన బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నాయకులు గంగాధరప్ప, శంకర్ గౌడ్, యేశాల గంగాధర్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



రుద్రూర్: కోటగిరి మండల శివారులో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి, సాయిబాబా ఆలయాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన కరపత్రాలు, ఫ్లెక్సీలను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ఆవిష్కరించారు. అనంతరం యాగ శాల భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఈ నెల 14నుంచి ఐదు రోజుల పాటు ప్రతిష్ఠాపన మహోత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి హంపీ పీఠాధిపతి జగద్గురు శ్రీ విద్యారణ్య భారతి స్వామి వస్తున్నారని వారు వివరించారు. ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

■ నేడు బోధన్‌లో తాగునీటి సరఫరా బంద్

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలో సోమవారం మున్సిపల్ ద్వార అందించే తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. వాటర్ వర్క్స్ వద్ద మోటర్ మరమ్మతుల కారణంగా ప్రజలకు తాగునీటి సరఫరా చేయడం లేదని తెలిపారు.

■ సభకు అనుమతి నిరాకరణ

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలో సోమవారం ఓ వర్గం వారు నిర్వహించే సభకు పోలీసుల అనుమతి లేదని పట్టణ సీఐ వెంకట నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతి లేకుండా సభలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

■ నేడు వేల్పూర్ ఏఎంసీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

వేల్పూర్: వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా నియమితులైన పాలకవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేశ్‌రెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి ఇతర నాయకులు హాజరవుతారని వెల్లడించారు. కొటార్మూర్ సమీపంలోని తిరుమల గార్డెన్‌లో జరిగే కార్యక్రమానికి రైతులు, కాంగ్రెస్ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

■ ఐటీఐ ఆరో విడత అడ్మిషన్లు

బోధన్: పట్టణ శివారులోని ప్రభుత్వ మైనారిటీ ఐటీఐలో వివిధ కోర్సుల్లో ఆరో విడత అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ జారీ చేశామని కళాశాల ప్రిన్సిపల్ శాంతారాం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5నుంచి 9వరకు వాక్ ఇన్ అడ్మిషన్స్ ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. పదోతరగతి ఉత్తీర్ణులైన జిల్లా విద్యార్థులు అడ్మిషన్ పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

ముప్కాల్‌లో క్రికెట్ పోటీలు



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో ఆదివారం రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా అతిథులు మాట్లాడుతు.. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాల్లో గెలుపు ఓటము సహజమన్నారు. సంతోష్‌రెడ్డి, ముస్కు ముత్తెన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

పాఠశాలకు డెస్క్ బెంచీల వితరణ



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బాల్కొండ మండల చిట్టాపూర్ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త ఏనుగు దయానంద్‌రెడ్డి ఆదివారం డెస్క్ బెంచీలను వితరణ చేశారు. హెచ్‌ఎం చేతన కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయి

రుద్రూర్: క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయని ఎస్సై సాయన్న అన్నారు. రుద్రూర్ మండలం సులేమాన్‌నగర్‌లో ఆదివారం ఆయన వాలీబాల్ ఫైనల్ మ్యాచ్ విజేతలకు బహుమతులు అందచేశారు. అనంతరం మాట్లాడుతూ.. క్రీడాకారులు ఓడినా, గెలిచినా మళ్లీ విజయం కోసం ప్రయత్నించాలని సూచించారు. టోర్నమెంట్ నిర్వాహకులను అభినందించారు. మాజీ సర్పంచ్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ భవనం నిర్మాణానికి భూమిపూజ



వర్ని: మోస్రా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవన నిర్మాణానికి ఆదివారం సంఘ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి భూమి పూజ చేశారు. రూ.37 లక్షలతో సహకార భవనంతో పాటు గిడ్డంగి నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, పిట్ల శ్రీరాములు, ఫిరోజ్ ఖాన్, సాయిలు, నర్సారెడ్డి, నాగిరెడ్డి,రాము, దేవగౌడ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



వేల్పూర్: వేల్పూర్, రామన్నపేట గ్రామాలలో పలు బాధిత కుటుంబాలను ఆదివారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ పరామర్శించారు. నాయకులు గడ్డం నర్సారెడ్డి, రాజేందర్, శోభన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

ఎడపల్లి(బోధన్): మహమ్మద్ ప్రవక్తపై ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన నర్సింగ్ ఆనంద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, ఆయనపై ఆదివారం ఎడపల్లి పోలీస్‌స్టేషన్‌లో ముస్లింలు ఫిర్యాదు చేశారు. జమా మసీద్ కమిటీ ప్రతినిధులు, ముస్లింలు పాల్గొన్నారు.

నందిపేట పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గంగాధర్ ఎన్నిక



నందిపేట్ (ఆర్మూర్): మండలకేంద్రలో ఆదివారం నందిపేట పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా చందన్ గంగాధర్ (డిష్)ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మిగతా కమిటీని కూడా త్వరలో ఎన్నుకోనున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. మాన్పూర్ భూమేష్, బాలగంగాధర్, జిందం రాజేందర్, వెలిగేటి రాజు, దంతాల ఆనంద్, నరసయ్య, బొడ్డు మురళి, చెలిమెల విఠల్, మెకానిక్ శ్రీను, సాంబార్ గిరి, తాటిపాముల జనార్దన్ పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు





ఆర్మూర్‌లోని జంబిహనుమాన్ ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు.. బీజేపీ ప్రతినిధులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జంబిహనుమాన్ ఆవరణలో ఆదివారం భారతీయ జనతాపార్టీ మహిళ మోర్చా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలకు మహిళలు, యువతులు నృత్యాలు చేస్తు ఆనందంగా బతుకమ్మ ఆడారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు విజయభారతి, రాష్ట్రనాయకుడు పల్లె గంగారెడ్డి, లోకభూపతిరెడ్డి, కంచెట్టి గంగాధర్, ద్యాగ ఉదయ్, పోల్కం వేణు,మందుల బాలు పాల్గొన్నారు.



ఇజ్రాయిల్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ప్రజలు

ఇజ్రాయిల్‌లో..

ఆర్మూర్: ఇజ్రాయిల్ దేశంలో ఆదివారం ఇజ్రాయిల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ మహిళలు బతుకమ్మను సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇజ్రాయెల్ తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు సోమ రవి మాట్లాడుతూ.. ఇజ్రాయిల్‌లో తెలుగు ప్రజలందరూ సురక్షితంగా ఉన్నారని, తమ భద్రత గురించి ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటూ అందుకు బతుకమ్మ సంబురాలే నిదర్శనమని పేర్కొన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వివేక్ ముంబై, కోశాధికారి చాట్ల సాయికుమార్, దుబ్బాయి, కుంట శ్రీనివాస్ గౌడ్, రమేష్ రెడ్డి, మల్లెల గంగాదర్, మెదక్ యాదగిరి, ఐరావత్రి నర్సయ్య, సుళ్ల నవీన్ పాల్గొన్నారు.

గీత కార్మికులు శిక్షణ తీసుకోవాలి



పెర్కిట్(ఆర్మూర్): కల్లుగీత వృత్తిలో కార్మికులందరూ శిక్షణ తీసుకోవాలని బీసీ కార్పొరేషన్ ఈడీ రమేష్ సూచించారు. పెర్కిట్‌లో ఆదివారం కల్లు గీత కార్మికులకు సేఫ్టీ మోకుల ఉపయోగంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. గీత కార్మికులు ప్రభుత్వం అందజేస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారుడు పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ.. ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలోని మూడు కేంద్రాల్లో గీత కార్మికులకు శిక్షణనిచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం గీతకార్మికులకు మోపెడ్‌లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం 52 మందికి కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ మోకుల కిట్ల)ను అందజేశారు. ఎక్సైజ్ కానిస్టేబుళ్ల నర్సయ్య, గంగాధర్, శిక్షకులు బుచ్చాగౌడ్, అనిల్ గౌడ్, జితేందర్ గౌడ్, నర్సయ్య గౌడ్, గీత కార్మికులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్మికులు చెత్తను సేకరించే సమయంలోనే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని మున్సిపల్ కమిషనర్ మంద మకరందు అన్నారు. నగర శివారులోని డంపింగ్ యార్డును ఆదివారం ఆయన పరిశీలించారు. యార్డులో చెత్త వేరుచేసే విధానాన్ని పరిశీలించారు. తడిచెత్త, పొడి చెత్తను వేర్వేరుగా చేయాలని సూచించారు. ఇంటింటికీ తిరుగుతూ చెత్త సేకరించేవారు తగిన జాగ్రత్తలు పాటించాలని డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్ తెలిపారు. మున్సిపల్ సిబ్బంది, జవాన్లు, ఇతర సిబ్బంది ఉన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	బహిర్భూమి (తెలుగు) - 10.50, మిస్టర్ సెలెబ్రిటీ (తెలుగు) - 1.30 చిట్టిపొట్టి - 4.15 జోకర్ ఫోలి ఏ డేయస్ (ఇంగ్లీష్) - 7.15 సత్యం సుందరం - 10.30
స్క్రీన్-2 –	దేవర(తెలుగు)-11.00, 02.35, 6.10, 9.45
స్క్రీన్-3 –	కాళి (తెలుగు) - 11.05 జోకర్ ఫోలి ఏ డేయస్ (ఇంగ్లీష్) - 1.15, దక్షిణ (తెలుగు) - 4.30, దేవర - 7.00, రామ్‌నగర్ బన్నీ - 10.35
స్క్రీన్-4 –	స్వాగ్ (తెలుగు) - 12.00, 3.20, 6.40, 10.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1 - 12.55 4.10.
స్క్రీన్-2	దేవర పార్ట్-1 (తెలుగు)- 10.30 సత్యం సుందరం - 1.40 7.30 రామ్‌నగర్ బన్నీ -4.30 10.30
స్క్రీన్-3	స్వాగ్(తెలుగు)- 10.25 1.30 7.30 10.30 దక్షిణ (తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1 (తెలుగు)- 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-2	స్వాగ్(తెలుగు)-12.25 7.00 జోకర్ ఫోలి ఏ డేయస్ (ఇంగ్లీష్)-3.45 సత్యం సుందరం(తెలుగు)-10.20
స్క్రీన్ -3	జోకర్ ఫోలి ఏ డేయస్(ఇంగ్లీష్)-12.35 6.00 9.15 కాళి(తెలుగు)- 3.50
స్క్రీన్ -4	బహిర్భూమి (తెలుగు)-11.05 మిస్టర్ సెలెబ్రిటీ (తెలుగు)-1.45 చిట్టిపొట్టి (తెలుగు)-4.30 దక్షిణ (తెలుగు)-7.30 రామ్‌నగర్ బన్నీ (తెలుగు)-10.00
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	స్వాగ్ (తెలుగు)
నటరాజ్	సత్యం సుందరం (తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,400	వెండి (కిలో)	94,500
22 క్యారెట్స్	72,335		

– నిజామాబాద్ బిజినెస్